

# ద్రవించిన శిల

వీరేంద్ర చంద్రదాస్

"క్షణికమూ, శాశ్వతమూ, నీరూ. నిప్పూ కలిసే వైరుధ్య అనంత కేంద్ర బిందువునట!"

నా పేరు మాలతి.

సర్వసాధారణమైన పేరు. సామాన్యమైన పేరు మామ్మూలు పేరు. వుత్తి పేరు.

పేరైతే అంతేగానీ, నేను జన్మించటం మాత్రం- సర్వసాధారణం కాదు, సామాన్యం కాదు, మామ్మూలు కాదు, వుత్తినే కాదు, కారణజన్మ ! అనగానే దైవావతారమా అని కొట్టి పారేసెయ్యకండి. కారణజన్మంటే – నేను పుట్టినందువల్ల కొన్ని జరిగాయి. నేను పుట్టకపోయి వుంటే కొన్ని జరిగేవి కావు.

నేను సిరిసంపదల్లో పుట్టాను. రూపం, అపురూపమట.

సంపదలో పెరిగాను. అపురూపంగా పెరిగాను. యెగిరే గువ్వపిట్టలా, గెంతే లేడిపిల్లలా, మెరిసే వెలుతురు పువ్వులా, గాజు తొట్టిలో రంగుల చేప పిల్లలా, కన్నవారి ముద్దులపాపలా పెరిగాను.

మా యింట్లో మంచితనం వుంది. అందుకైనా కాకపోయినా మా యింట్లో ఐశ్వర్యం వుందని, అధికారం వుందని. పలుకుబడి వుందని; మా యిల్లు బంధు కోటి మిత్రబృందాలతో నిండి వుంటుంది. నేనంటే అందరికీ యిష్టం.ఇందుకెందుకై కాకపోయినా నేనంటే నేనుగా అందరికీ యిష్టం.నవ్వుతూ నవ్విస్తూ, మాట్లాడుతూ మాటాడిస్తూ, ఆడుతూ ఆడిస్తూ. పాడటం రాదుగానీ పాడిస్తూ, అల్లరిచేస్తూ చేయిస్తూ వుంటానని అందరికీ యిష్టం. అందరంటేనూ నాకిష్టం. ఎందుకోకాని యిష్టం. ఉత్తి యిష్టం.

ఇంతే ఐతే యిదంతా రాయాల్సి రాకపోను. నేనొక స్త్రీని. ఎందరో స్త్రీలలో నేనూ ఒక స్త్రీని ఐతే యిలా రాయాల్సి రాకపోను. అందరిలాకాక యేకొందరి స్త్రీలలాగానో నేను అందంగా వుంటాను.

మంచు.పాలు,నెత్తురు, నిప్పు కలిపి రూపొందించిన శిల్పాన్నట. శిల్పాలు అందంగానే వుంటాయిగానీ నేను శిల్పాలలో అందమైన శిల్పాన్నట. ఈ శిల్పం, పద్నాలుగోయేట పుష్పించేదాకా భరత నాట్యం నేర్పించి. సరదాగా, అల్లరిగా, కొంటెగా బడికెళ్ళి చదువుకునేది (అంతలోనే యెప్పుడన్నా వొక్కో-క్షణం యేదో అజ్ఞాత శూన్యంలోకి వెళ్ళిపోయేదాన్ని, అగోచరంగా).

ఇంతే ఐతేనూ యిదంతా రాయాల్సి రాకపోను. నా చుట్టూవున్న మగ జనంలో కొందరు దేబిరింపుగా, కొందరు వెకిలిగా. కొందరు కక్కు-ర్తిగా, కొందరు ఆరాధనగా, కొందరు కుటిలంగా, కొందరు యాచకంగా, కొందరు పెరపెరగా—తోకాడిస్తూ తొంగిచూస్తూ, ధ్వనిస్తూ, చొంగ కారుస్తూ,యికిలిస్తూ, సకిలిస్తూ నానా అవస్థలూ పడుతూండేవాళ్ళు. నాకు భలే సరదాగా వుండేది. అపహాస్యం చేసినా సహించేవాళ్ళు (ఏం లేకపోయినా సహించటానికి కారణం మా ఐశ్వర్య అధికార స్థితికి భయపడి అట.)

నేనింకా వోణీల్లోకి రాకముందునుంచే ప్రేమలేఖ లొచ్చేవి. కొన్ని మా నాన్న చేతులో పడేవి. ఏమనుకునేవాడో తెలీదుగానీ నాకిచ్చేవాడూకాదు, ఏమీ అనేవాడూ కాదు.

నా చేతుల్లో పడితేమాత్రం ఆసాంతం చదివేదాన్ని. భలే సరదాగా అనిపించేది (మరింకేమీ అనిపించేది కాదు). అందుకు కోపగించుకునేదాన్ని కాదు. సంతోషించే దాన్నికాదు. ఫన్నీగా గమ్మత్తుగా అనిపించేది. ఏమీ అనిపించక నేనేమీ చేసే దాన్ని కాదు. కానీ నన్ను teaser అనే వాళ్ళు.

ఇదంతా యెప్పటి సంగతనుకుంటున్నారు? పసి అప్పటి సంగతి. వోణీలేసి కాలేజీ కొచ్చేప్పటికి ఈ ఉత్తరాల పాకం కాస్త ముదిరింది. పాతపాటగా అనిపించీ పాకం ముదిరీ కాబోలు నాక్కొంచెం వెగటుగా అనిపించేది. కవిత్వాలు రాశారు. పిల్లి మొగ్గలేశారు. మధ్యలో కొంటరులు (ప్రాక్టికల్‌గా జోకితే రకరకాల అపహాస్యపు టగచాట్లు పడ్డారు. నాకేమీ అనిపించక ఏమీ చేసేదాన్ని కాదు. నాలుగు

కొద్ది కాపీలే వున్నాయి!
తవరపడండి!
అపురూపం-అద్భుతం-దివ్యశక్తి రహస్యం
అంబడిపూడి
"మోహినీ శక్తి"
చాతబడులు, పెట్టుడు మందులు, వశీకరణం(మెస్మరిజం), ఆకర్షణ శక్తి క్షుద్ర శక్తులు, దెయ్యాలు, భూతాలు తంత్ర మంత్ర టక్కుటమారాలు నేర్చుకోడానికి, మందులు, మంత్రాలు తాయత్తులు ఎలా చేయాలి? ఏమి చేయాలి?
వివరాలతో... వెల: రూ. 10/-
• హిప్నాటిజం ........ రూ. 4/-
• సంకల్ప బలం ...... రూ. 5/-
• మీరూ మీ శక్తి... రూ. 10/-
✱ రూ. 36/- పంపిన వారికి రిజిష్టర్డ్ పోస్టులో పై నాలుగు పుస్తకాలు పంపుతాము వి.పి.పి ద్వారా పంపబడదు.
జలజ ప్రచురణలు
విజయవాడ - 3.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై. దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా. చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A. P.

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి. Address
Samaj Kalyan (R. L 2)
(P. o.) Katri Sarai (Gaya)

పంక్తులు జవాబైనా రాయలేదెన్నడూ యెవరికీ- చాలా అందమైనవాళ్ళు, బాగా డబ్బున్నవాళ్ళు, పెద్ద వుద్యోగుల పిల్లలు- ఈ మూడూ వున్నవాళ్ళు. వాళ్ళకేదో లేదని కాదు. నాకేమీ అనిపించక. నేను ప్రేమించకపోతే - కొందరు చదువు మానేసి రోడ్లెంట తిరుగుతామన్నారు. కొందరు గడ్డాలూ మీసాలూ పెంచి సన్యాసుల్లో కలుస్తామన్నారు. కొందరు ఆత్మహత్య చేసుకుంటామన్నారు. కొందరు బలవంతంగా యెత్తుకుపోతామన్నారు. ఆ మూడూ చేసినవాళ్ళున్నారుగానీ-నాలుగోది యెవరూ చెయ్యలేదు (మా నాన్నకున్న అధికార ప్పలుకుబడి వల్లనట). ఐనా నేనేమీ చెయ్యలేదు. నేనేం చేసేదిమరి. ఏమీ చెయ్యాలనిపించేది కాదు. ప్రేమట. అది కూడా ఫన్నీగానే అనిపించేది.

వీళ్ళందరి మూలంగానో యేమో-పదహారేళ్ళప్పటి నుంచి నాకు పెళ్ళి సంబంధాల గురించి ఆలోచించేవారు. అలా అని మావాళ్ళు సంబంధాలు వెతికారనీకాదు. మావాళ్ళు అడక్కుండానే ఏవేవో సంబంధాలొస్తూండేవి. చుట్టాల్లోనూ చుట్టాలుకాని వాళ్ళలోనూ పెళ్ళి చూపులు కూడా మొదలెట్టారు. పెళ్ళి చూపులు నాకెంత సరదాగా వుండేవో! ఒక్కొక్కళ్ళకి ఒక్కో రకం కోర్కెలు. బాగా అల్ట్రామాడర్న్‌గా వుండాలంటే- అరకిలో జరీ కూర్చిన ముదురు మురికి రంగు పట్టుచీరతో ముప్ఫయ్యేళ్ళ సనాతన ముత్తైదువలా. చాలా పాత పద్ధతిగా వుండాలంటే-ఫ్యాషన్ పేరేడ్ బొమ్మలా. హుందాగా వుండాలంటే- అల్లరల్లరిగా. చలాకీగా వుండాలంటే- పెంజేరులా వుండి యెంజాయ్ చేసేదాన్ని. సంబంధం చెడిపోవాలనీకాదు, కుదరాలనీ కాదు, నాకసలు ఏమీ అనిపించేది కాదు. ఫన్నీగా సరదాగా అనిపించేది. మొత్తానికి అందరూ బెదిరో చెదిరో పోయేవాళ్ళు- ప్రతిసారీ యింట్లో చివాట్లు తప్పేవి కాదు. యీ చివాట్లుకూడా ఫన్నీగా, సరదాగా అనిపించేవి.

ఎప్పుడూ యిలాగే అనిపించేది యిలాగే వుండేదాన్ని. (ఎప్పుడో యెప్పుడన్నా వొక్కోక్షణం యేదో అజ్ఞాత హస్యం నాలో భారంగా నిండిపోయినప్పుడు తప్ప అని యెవరికీ తెలీదు. లోన అనిపించేది. పైకి కనిపించేది కాదు.)

నాకునేను యేమీ అనిపించేదాన్నికాదు, ఎలాగూ వుండేదాన్ని కాదు- కానీ చూసేవాళ్ళకి యెలా గెలాగో వుంటానట, ఎలాగెలాగో అనిపిస్తానట.

బేలూరు శిల్ప యక్షిణిలో కేబరే డాన్సర్ని సంలీనంచేసి. కాశ్మీర్‌సిల్క్ చీరా బ్లౌజూ అత్యధునాతనంగా కడితే, గాలికి నేలవాలిన పవిటను అమాంతం తీసి కప్పుకుంటే నంగనాచిలా అనుకుంటారేమోననీ, అలాగే వొదిలేస్తే బరితెగించిన దాన్లా అనుకుంటారేమోననీ అనుకునే సందిగ్ధ ముగ్ధ సుందరిలా వుంటానట.

పొట్టీ,పొడవూ,లావూ,సన్నమూకాదు. బొద్దుగా వుండి. బుట్టబొమ్మగానీ జ్వరం పడి లేస్తే యిలా వుంటుంది. జుట్టులో ముంగురుల్లో కనుబొమల్లో చనుకట్టులో ప్రత్యేకమైన అందం వున్నందువల్లనే కాక యెందుకో ఆ రూపం యెంతో అందంగా పసందుగా వుంది. ఆర్క్ వెల్డింగ్‌కి జీవకళ కూడా వుంటే, ఆ కళ్ళలోని మెరుపులా వుంటుంది. సెక్సీగా వుంది. కట్టులో బొట్టులో తీరులో కాక, అంతర్లీనంగా అందాన్ని సెక్సించిన అందమైన సెక్సీతనపు అందం - యెక్సోటిక్ బ్యూటీ. సెడక్టివ్ మాగ్నెటిజం లాంటి ఆకర్షణ. చలిచలిగా చుట్టేసి బిగలాగే కార్తీకపు సొగసు వెన్నెలలో, సెగసెగగా గుచ్చుకుని కాల్చే బస్సు అద్దంలోంచి పుదయపు మాఘసూర్యకాంతిలా, హాయిగా అనిపించే తీపులాంటి ఆకర్షణ. ఆ ఆకర్షణ పరిధి సుడిగుండం లాంటిది. ఆ ఆకర్షణ పరిధిలో పడితే మరి అంతే సంగతులు.

కోపమొచ్చినప్పుడు యెదుటి వ్యక్తిని అదుపులో పెట్టగల శక్తి ఆ ఆకర్షణలోని మరో ప్రత్యేకత. లేనప్పుడు ఎంతో హుందాగా సాదాగా సాఫీగా సౌమ్యంగా ఆత్మీయంగా అనిపిస్తుంది.

—అని సాహిత్యించినవాళ్ళూ వున్నారు.

నామట్టుకు నాకు యివేవీ తెలీవు. కొందరిలా అందంగా వుంటానని తెలుసు. ఫలానాలాగా వుండాలనిగానీ ఫలానాలాగా అనిపించాలనిగానీ అనిపించలేదెన్నడూ. బ్లౌజు వేసుకోవటం మొదలెట్టినప్పటినుంచీ యిప్పటికీ అలాగే వున్నాయి బ్లౌజులు. చీర కట్టటం మొదలెట్టినప్పటినుంచి యిప్పటికీ అలాగే కట్టుకుంటాను ఫ్యాషన్లొచ్చి పోతున్నా నేను నాలాగే వున్నానెప్పుడూ. నుదుటా,పాపిట మొదట్లోనూ కుంకుమ. చెవులకి రింగులు. మెడలో సన్నగొలుసు. లిప్‌స్టిక్ పూసుకోను. కనుబొమ్మలు కత్తిరించను. ఓ చేతికి ఓ గాజు.మరో చేతికి చేగడియారం. ఇంత స్నో,పౌడరూ. ఒచ్చిపోయే ఫ్యాషన్లకి లొంగకపోవటం తప్పించి నేనూ యెందరిలాగానో మామ్మూలుగానే ముస్తాబవుతాను.

ఇందుకైతేనూ యివంతా రాయాల్సి రాకపోను. యిందుకే ఐతే నేను వుత్త మాలతిని ఐవుండును. యెప్పటిలాగా బెదిరిపోటానికో. బెదిరిపోటానికో వీలుగానే ప్రవర్తించవలసైతే ప్రవర్తించాను గాని ఈసారి పెళ్ళికొడుకు నిలబడిపోయాడు. ఐ.ఎ.యస్. ఉద్యోగి. నిండైన విగ్రహం. ఎందుకో మా నాన్నకి బాగా నచ్చాడు. మాతో పోల్చదగినంత కాకపోయినా బాగా స్థితిపరులే. నన్నడిగితే ఎప్పటిలాగే పెళ్ళెందుకు అని అన్నాననుకుంటాను. 'ఏ అల్లరికేంలే' అన్నారు. అతను అందంగా వుండడని యెవరన్నా అంటే, కాదు అందంగా వుంటాడు అని అనాలనిపించదు. అతను అందంగా వుంటాడని యెవరన్నా అంటే, కాదు అందంగా వుండడు అని అనాలనిపించదు.

పెళ్ళిచూపుల్నుంచి వెళ్ళగానే ప్రేమలేఖ రాసేశాడు. మా నాన్న చేతుల్లో పడింది యిట్ యీజ్ ఆల్ యినోసెన్స్- యిదే అతను రాసిన తొలి ప్రేమలేఖ- అని మా నాన్న అంటూంటే వినిపించి- తెలిసింది. నన్ను తప్ప మరెవర్నీ చేసుకోనని భీష్మించుక్కూచున్నాడట. చాలా కాలం తరవాత - ఈ ప్రేమ లేఖ చదవాలనిపించింది - పెళ్ళి చూపులకొచ్చి ప్రేమలేఖ రాయటం వింతగా అనిపించి. మా అమ్మని బతిమిలాడి మాయజేసి చదివి యిచ్చేశాను. పాపం రాయటం రాదు బొత్తిగా. నిజాయితీ వుంది. రవంత శృంగారింపు. గప్‌చిప్‌గా అతనికి వుత్తరం రాసి పడేశాను - నాకు అదంతా అసహ్యమనీ. కనీసం తాకటం కూడా యిష్టం వుండదనీ.

ఐనా యితను బెదిరిపోలేదు. నన్ను తప్ప మరెవర్నీ చేసుకోడట. ఖాయపరిచాడు. వద్దని యెప్పటిలాగే అన్నాను గానీ తిరస్కరించాలనిపించలేదు. నాన్న చేసుకోమన్నాడు. మా నాన్నంటే నాకు ప్రాణం. అందుకని తిరస్కరించలేదనీ కాదు. ఎందుకు తిరస్కరించాలో తెలీదు.

అలా పెళ్ళి జరిగిపోయింది. చదువనో పరీక్షలనో. మరోటనో ఏడాదివరకూ తప్పించుకుంటూ వొచ్చానుగానీ చివరికి ఓ రోజున శోభనం నిర్ణయించేశారు.

గదిలో—ఏవేవో మాటలు-ఏం మాటలు మాట్లాడామో సరిగా గుర్తులేదు. మంచం మీద వెల్లికిలా పడుకుని వున్నాను. అంతలో నా పెదాలమీద పెదాలు—సరిగ్గా మా అమ్మ ముద్దెట్టుకున్నట్లుగా అనిపించి రెప్పలు విప్పాను. ప్రేమగా, యిష్టంగా, దాహంగా చూస్తూ అతను.


ఢిల్లీలో మీ మిత్రులు

గా|| రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ మల్లికార్జున్ అధ్యక్షతన గా|| దేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారిచే ప్రారంభించబడిన తెలుగు వారి సంస్థ "డక్కన్ ట్రావెల్స్".

మీరు వుండటానికి వసతి, ఆగ్రా, ఢిల్లీ, బద్రీనాధ్, సిమ్లా, కాశ్మీర్ మొదలగు యాత్రలు, మీ తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు ఏర్పాటు చేయబడును. ఢిల్లీలో రైలు దిగగానే కరోల్‌బాగ్ పోస్టాఫీస్‌కు రండి. ఆ ప్రక్కనే 'డక్కన్ ట్రావెల్స్' లేదా 582442 కు ఫోన్ చేయండి. మా గైడు సాదరంగా ఆహ్వానిస్తాడు.

డక్కన్ ట్రావెల్స్ (రిజిష్టర్డు) ఫోను : 582442

2481/9, గురుద్వారా రోడ్, కరోల్‌బాగ్, పోస్టు బాక్సు నెం-2678, న్యూఢిల్లీ-110 005.




పేదల బాధల విముక్తికి మారణధర్మం రణధర్మం అని చాటిచెప్పే

రాచకొండ విశ్వనాథశాస్త్రి
సొమ్ములు పోనాయండి

వెలువడింది! చదవండి!

రు. 6-00 M.O. చేయండి. పుస్తకము V.P.P. ద్వారా పంపగలరు.

ప్రతులకు :

అరుణా పబ్లిషింగ్ హౌస్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2. (A. P.)

## తెలుగు పుస్తకాలు

కాశీరామేశ్వర మజిలీ కథలు రు. 15/-
గృహ వైద్యదీపిక
280 రోగాలకి రు. 10/-
కొక్కోకము (కామసూత్రాలు) రు. 10/-
అనుభవవైద్యం అన్నిరోగాలకి రు. 20/-
వర్తక మర్మాలు
(చిన్న పరిశ్రమలు) రు. 15/-
టైలరింగ్ బుక్ (బొమ్మలతో) రు. 15/-
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

**ఉషా బుక్ సెంటర్,**
గాంధీనగర్, తాడేపల్లిగూడెం-1 (A.P.)

**ప్రఖ్యాతి చెందిన!**
**ఖటావ్ మిల్లు వారి**
★100% పాలియస్టర్ చీరలు...
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు

**విజయ షో రూమ్**
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట......విజయవాడ-2.

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయవసరంలేదు. హస్త ప్రయోగం,నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010


మంచం అంచుమీద కూచుని, వీపుమీద చెయ్యివేస్తే- నరాలలో నెత్తురు స్తంభించినట్లుగా ఐంది. బ్లౌజుహుక్కులు తప్పించితే స్తనాలు నగ్నంగా తుళ్ళిపడితే గుండె గతుక్కుమంది.

చీర పైకి జరుపుతున్నాడు. చేత్తో అటకాయించాను. వుఁహూఁ, అతనిలో ఆకలి పైకి జరగబోతోంటే కాళ్ళతో తన్నేశాను. మౌనంగా లేచి వెళ్ళి కుర్చీలో తల పట్టుకుని కూర్చున్నాడు. ఇంకెలాగో సరిగా గుర్తులేదుగానీ, మొత్తానికి అలాగే తెల్లవారింది నా తొలిరేయి.

ఆ తరవాత యేడాదికి యెలాగైతేనేం సాధించాడు ఓ రోజున. మానసికంగానూ, శారీరకంగానూ నరకంలా అనిపించింది. తనకెంతో బావుందిట.

అతనికి నేనంటే చాలాచాలా యిష్టం నేనే తనలోకం. సమస్తం. నిజాయితీ. మంచితనం- అతనంటే నాకిష్టం. అందరంటేనూ యెలా యిష్టమో అలాగే యిష్టం. మరింకెలాగో యిష్టమవటం నాకు తెలియదసలుకి.

నా ప్రాణం తినక యెక్కడన్నా చూసుకోమన్నా వినలేదు. నాతోటే కక్కుర్తి పడతాడు. యెప్పుడూ కాదనటమూ సాధ్యపడటం లేదు, అతని మంచితనం వల్ల. కాదనలేక నరకంఅనుభవించకా తప్పటం లేదు. యిలా రెండేళ్ళు గడిచాయి. యిందుకే ఐతే యిదంతా రాయాల్సిరాకపోను. మరెందుకంటే —

ఓ సాయంత్రం వూళ్ళో టౌన్‌హాల్లో యేదో ఫంక్షన్. యింకా మొదలవలేదు. పోర్టికోలో నుంచుని వున్నాను — నాతో పాటు మరొకామె.

అంతలో పోర్టికో యెదురుగా రోడ్డు మీద స్కూటర్ ఆగింది. వెనక కూర్చున్న వ్యక్తి దిగి లోనకి వెళ్ళాడు. స్కూటర్ మీది అతను అలాగే యెటూ చూడకండా ముందుకి వెళ్ళిపోయాడు. అతనివంకే చూస్తూ వుండిపోయాను, అయ్యో ఇతను నన్ను చూడకుండా వెళ్ళిపోయాడే! అతనికి నేను తెలియదు కదూ! మరి నాకు అతను ఎలా తెలుసు? తెలీదా? తెలియకపోవడమేమిటి! ఎప్పటినించో తెలుసు అతనెప్పుడో వెళ్ళిపోయాడుగానీ నేను అతనినే చూస్తున్నా నన్నట్లుగానో ఏమో నా నేస్తం అంది—ఆయన తెలుసా? అని.

'తెలీదు' అనేశాను, ఠకీమని.

"అయ్యో అతను తెలీదా! వైణికుడు భవానీ శంకర్" అంది.

నాకు సంగీతం యిష్టం. శాస్త్రీయ సంగీతం యిష్టం. లలిత సంగీతమూ యిష్టం. సినిమా సంగీతమూ యిష్టం. అన్నీ యిష్టం. శాస్త్రీయ సంగీతం గాఢంగా యిష్టం. వేళ్ళమీద లెక్కించదగ్గ కొద్దిమంది సంగీతకులలో భవానీ శంకర్ ఒకడు. భవానీశంకర్ వైణికత్వం ప్రత్యేకించి యిష్టం.

నేను చూసినతను, నేను తొలిసారిగా చూసినతను భవానీశంకర్ ఐనందుకు మరీ మరీ సంతోషంగా అనిపించింది. కానీ నా తొలిచూపు వాలిన భవానీశంకర్ నన్ను గమనించనేలేదు. తల పక్కకి తిప్పి చూసే తత్వంవున్న వాళ్ళెవరూ నన్ను గమనించకండా వెళ్ళిన అనుభవం నాకింత వరకూలేదు. ఇంతకాలం అందరూ నన్ను గమనించినందుకూ, యిప్పుడు తను నన్ను గమనించనందుకూ దిగులుగా అనిపించింది.

అతని వివరాలు చెబుతోంది. ఈవూళ్ళో ఫిజీషియన్‌గా ప్రాక్టీసట. కచేరీలివ్వడట. ఎప్పుడన్నా రేడియోకార్యక్రమం యిస్తాడట. నేను విన్నదీ రేడియోలోనే- ఎప్పుడన్నా యింటిదగ్గర ఒకరిద్దరు సన్నిహితులకి వినిపిస్తాడట.

మేము ఈ వూరొచ్చి ఆర్నెల్లయితే నాకు యిన్నాళ్ళుగా తెలియనందుకు కోపమొచ్చింది. తనకి తెలుసా అని అడిగితే తెలియదనీ అతను బాగా తెలిసిన కొందరి పేర్లు చెప్పింది. వాళ్ళలో ఒకరిద్దరు నాకు కాస్త పరిచయం.

ఓ వారం తరవాత ఓ సాయంత్రం అతని క్లినిక్‌కి వెళ్ళాను. యిద్దరు ముగ్గురు మగవాళ్ళు, ఐదారుగురు ఆడవాళ్ళూ కూచుని వున్నారు. యితనంటే కొందరు ఆడవాళ్ళకి మోజట. ఆ గ్లామర్ దేనికి? వైణికతకా? డాక్టరీకా? మనిషికా? డాక్టరీ పట్ల అంత ఆసక్తి లేదనీ, ప్రాక్టీసూ అంతంత మాత్రమే అట. వైణికత్వంలో ప్రత్యేకత వుందిగానీ అదెవరిక్కావాలి! మనిషికేమో! ఏం చూసి? అందంగా వున్నాడు. అంత అందంగా యెవరూ లేరా? కొందరు అంతకంటే అందంగా వుంటారని కొంచ రససూవచ్చు. ఆ రూపులో తీరులో ఏదో ప్రత్యేకత, ఆకర్షణ, ఏదో వుంది. ఐనా నేను చూసిందెక్కడ? చూడకపోవడమేఁవిటి-ఎప్పటి నుంచో....మళ్ళీ ఎక్కడికో వెళ్ళిపోతున్నట్లున్నాను....బావున్నాడు, చాలా చాలా బావున్నాడు నాకు. బావున్నాడా? ఏమో నాకు చాలా చాలా చాలా బాగా అనిపించాడు. ఏదో సన్నని పరిమళంలా, గాఢమైన మత్తులా- ఈ వారం నుంచి లోన ఎలాగో యిబ్బందిగా అనిపిస్తోంది.

ఏమైంది నాకు? ఏనాడూ ఎన్నడూ కానిదేదో జరిగింది.

ఒక్కొక్కరే లోనకి వెళ్ళివొస్తున్నారు. నాకూ క్యూయేనా? యేమో నేనైతే యేం? భవానీశంకర్‌కి లెక్కా? గంట తరవాత లోనకి వెళ్ళాను.

నన్నుకూచోమనైనా అనలేదు. నా కళ్ళలోకి చూస్తూ — యితను యెవరితోనూ అనుచితంగాప్రవర్తించినట్లు వక్కరైనా అన్నట్లుగా అనలేదెవరూ. మరి? అతని కళ్ళలో కలిసిపోయిన నా చూపులువెనక్కి గుంజుకుని —

నల్లని ఆ పెద్ద కళ్ళు బావున్నాయి. అందంగా వొంపు తిరిగిన ఆ పెదవి బావుంది. అలా ఆ కళ్ళలోకి చూస్తూ, ఆ పెదాలు....

తనచూపు మరల్చుకుని, ఈ మాత్రలు మూడు పూటలా మూడు వేసుకోమంటూ ఓ మాత్రల తగరం చేతికి అందించాడు. అందుకుని వెనక్కి తిరిగి వొచ్చేశాను. మెట్లు దిగి వాకిట్లో పూలమొక్కల్లోకి వొస్తూంటే- నిశ్శబ్దంగా మధురంగా హృదయంలో మరో సవ్వడివినిపించింది.

కారులో కూచుని తగరం చూశాను. అవిల్ మాత్రలు. యేం జబ్బో అడగనైనా లేదు. యిదేం వైద్యం? తనకెలా తెలిసింది, నాకు వొంట్లో బావుండకకాదని. నన్ను నీచంగాగానీ అనుకోలేదుకదా?

ఇంటికి వెళ్తూండగానే — వెనక్కి వెళ్ళి మళ్ళీ అతని దగ్గర కాసేపు కూచోవాలనిపించింది. ఆ గొంతు మళ్ళీ వినాలనిపించింది. ఆ గొంతులో, ఆ కళ్ళలో, అ పెదాలలో, ఆ తీరులో....

మరసటి రోజు వెళ్ళాను ఆలస్యంగా. యెవరూ లేరు. లోనకి వెళ్ళాను.

కళ్ళతో నిశ్శబ్దంగా నవ్వుతూ కూచోమని చేత్తో సూచించాడు. కూచున్నాను.

కులాసా? అని కళ్ళతోటే అడిగాడు.

వో, అన్నాను కళ్ళతో.

పెదాలతో మౌనంగా నవ్వాడు.


మౌనంగా నవ్వుతున్న ఆ అందమైన పెదవివొంపు పొడవునా చూపుడు వేలితో సుతారంగా రాయాలని!

నా గురించి అడిగాడు. నా గురించి చెప్పకండా తన వైణికత్వం గురించి చెప్పాను.

“క్లినిక్‌లో వీణ పలకదు” అన్నాడు.

“వీణ మౌనంగా వున్నప్పుడు వినటమే బావుంటుంది” అన్నాను.

ఆ పెదాలలో, ఆ కళ్ళలో అనురాగం. [illegible]నంటే అనురాగం దేనికి? నేనంటే

అన్ని రకముల వంట పనులకు

JOHNSON

కుకింగ్ రేంజి

సోనో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ-2.

Suvarna



Estd : 1970 Phone : 1843

**M. B., B. S. & B. Tech (Entrances)**

- ప్రతి సంవత్సరము 100 కి 20 మంది విద్యార్థులకు seats లభించుచున్నవి.
- Coaching by experienced lecturers.
- Cyclostyled notes Covering all Possible topics (800 Pages)

I Batch 11-5-81 నుండి రెండవ Batch లేదు.

మీ seat వెంటనే Reserve చేసికోండి.

0-35 self addressed కవరును పంపండి.

M. S. Raju, M.A., B.Sc, Correspondent.


**RAJU TUTORIALS,**

H. O. : Near V. R. College, NELLORE

B. O. : Opp. Fish Market, NELLORE.



ఒకే ఒక




స్టాపేక్

తలనొప్పిని

త్వరగా శమనము చేయును

- జలుబు మరియు ఫ్లూ
- వొంటి నొప్పి
- పంటి నొప్పి

మొదలగు వాటికూ ఉపయుక్తం




PP-8001

తనకే అనురాగం అనే భావనకి పులకింతగా, గర్వంగా అనిపించింది.

రోజు విడిచి రోజు వెడుతూ వున్నాను. తనని చూడని రోజు అకారణంగా యింట్లో అందరిమీదా మండిపడతాను. ఈ సంచలనంతో యిబ్బందిగా అనిపిస్తుంది. యిన్నాళ్ళూ యిన్నేళ్ళూ రాయిలా —

అజ్ఞానంలాంటి జడత్వం, మూర్ఖత్వం లాంటి జడత్వం, అంధకారం లాంటి జడత్వం, అచేతన లాంటి జడత్వం, అజీవంలాంటి జడత్వం— యేమైంది ఆ జడ సుషుప్తి? ఈ చైతన్య కాంతి పుంజం, యీ స్పందన ప్రవంతి— పాతికేళ్ళ కిప్పుడు, యిప్పుడే పుట్టినట్లుగా, తొలిసారిగా వూపిరి పీల్చినట్లుగా, తొలిసారిగా సంవేదించినట్లుగా- చలించిన రాయిలా— యేడాది గడిచింది.

ఓ రోజు, నా పుట్టినరోజున— యాపిల్ పండు తీసుకుని వెళ్ళాను. తన టేబిల్ మీద చాకుతో ముక్కలుకోసి యిస్తూంటే, నా చెయ్యి అందుకుంటే—

పాణిగ్రహణం అంటే యేమిటో తెలిసొచ్చింది: ఆ స్పర్శతో ఈ అస్తిత్వాన్ని తనలోకి గ్రహించటం.

ఆ మరసటి రోజు నా ముంజేతిమీద వేళ్ళు ఆనినట్లనిపించి—

ఆ వేళ్ళతో నా శరీరాన్ని వీణగా మీటకూడదూ?

నా వొళ్ళు — అతని చూపులు తడిమితే సిగ్గుతో వొదిగిపోయేది; చేత్తో తాకినట్లనిపించి కలవరపడి పొంగేది. యెన్నడూ యేక్షణానా చలించని నా మనసు యెక్కడా చెమ్మగిలని నా వొళ్ళు — యిప్పుడు యీ కేవల సాన్నిధ్య మాత్రానికే వెచ్చని తడి పొంగుతో నిండిపోయి—

కనురెప్పలు వాల్చితే, నా మనసంతటా తనే కనిపిస్తాడు. రెప్పలు విప్పితే, నా తనువంతటా తనే కనిపిస్తాడు. ప్రతీ భావనలో ప్రతీ అణువులో తను. తనులేని నేను వూహకి అందక తానైన నేనుగా—

చైతన్యించి, స్పందించి, రసజ్వలించి—

తనకి-వీణ, వయొలిన్‌లను సంలీనం చేసి కొత్త వాద్యం సృష్టిస్తే నా గొంతులా మహత్తరంగా అనిర్వచనీయ మాధుర్యంగా వుంటుందిట. సంగీతం ఘనీభవిస్తే నా శరీరంలా ఐ, అపూర్వంగా అపురూపంగా కలవరపెడుతుందిట. అనురాగం రసప్లావితమైతే నా మనసులా బంధిస్తుందిట. అస్తిత్వం స్పందిస్తే, నాలాగా సాన్నిధ్యిస్తుందిట.

నేను కబుర్లు చెబుతూంటే చెప్పేది వినటం మర్చిపోయి గొంతు వింటాడు. నా రూపం, నా మనసు, అలవాట్లు, అభిలాషలూ అన్నీ తనకి నచ్చే రీతిలో వున్నాయట.

అన్నీ పరస్పరం సమంగా కలిసి — జీవితాలు కలవలేక—

తను మూడేళ్ళు ముందుగా తెలిసివుంటే యెంత బావుండేది! ఐతే ఈ ఆలస్యం ఒక జీవితకాలపు ఆలస్యం అని మనసు అంగీకరించదు. యెన్నో యుగాలుగా వొకరికొకరం తెలిసినట్లుగా, కలిసి జీవిస్తున్నట్లుగా, యెటొచ్చీ యీసారి యెక్కడో యేదో పొరపాటు జరిగి మూడేళ్ళ ఆలస్యం అయిందని అనిపిస్తుందేగానీ మరెలాగూ అనిపించదు.

జీవితంలో దేనికీ తాపత్రయపడని భవానీశంకర్, యేదీ యాచించని వైద్యుడు భవానీశంకర్, యేదీ స్వీకరించని వైణికుడు భవానీశంకర్: జీవితంలో యెన్నడూ యెవరినీ కోరని భవానీశంకర్: యెవరికీ అందని భవానీశంకర్: యేదో అజ్ఞాత అన్వేషణలో వుండిపోయే భవానీశంకర్; ఆ అజ్ఞాత అన్వేషణని నేనేనేమో అన్నట్లుగా తొలిసారిగా చలించి నా కోసం యేదైనా కోల్పోవదగిన భవానీ- యిది నా జీవితపు తృప్తీ సార్థకతా!

భవానీశంకర్ చలించి స్పందించి ఆరాధించే ఒకేఒక వ్యక్తిగా- మరి నేను గొప్పదాన్నికాదూ!

వాస్తవమూ స్వప్నమూ; సాధారణమూ అసాధారణమూ; భౌతికమూ అభౌతికమూ, చలనమూ అచలనమూ; క్షణికమూ శాశ్వతమూ; నీరూ నిప్పూ కలిసే వైరుధ్య అనంత కేంద్రబిందువునట, నేను! కాదు తన అజ్ఞాత దార్శనిక రసాన్వేషణని నాలో దర్శించి వుండాలి. అంతే.

తనదైన ఈ మనసు. ఈ వొళ్ళు— మరెవరిదీ కాదనీ మరెవరూ తాకరాదనీ—

ఇంట్లో అదివరకు నరకంగా అనిపించే స్పర్శ యిప్పుడు మానభంగంగా కూడా అనిపిస్తోంది. కత్తితో నా శరీరాన్ని చీలికలుగా కోసేసుకోవాలన్నంత భయంకరంగా సహించలేనితనంగా అనిపిస్తోంది.

అందరి ప్రేమానురాగాలూ నన్ను బంధించలేకపోతున్నాయి. నన్నే సర్వస్వంగా భావించే భర్త, కానీ నేనెవరి భార్యని??

ఈ నరకాన్ని ఈ మానభంగాన్ని సహించలేను. నీచం కూడా. ఎదురు తిరిగి పోరాడి తాకనివ్వకుండా వుండగలిగాను, దీక్షాపరురాలనై.

ఈ మనసూ తనువూ భవానీవి. నా అస్తిత్వం అంతటా భవానీ. ఈ నిజాయితీకీ నీతికీ స్వచ్ఛతకీ పవిత్రతకీ నేను చెల్లించాల్సిన సుంకం— ఐశ్వర్యం, సంఘం, ఐనవాళ్ళందరూ, సమస్తం వొదులుకోగలను మా నాన్నని తప్ప.

ఐనా, ఈ అనురాగ రసస్పందనని దేనికోసమూ యెవరి కారణంగానూ కోల్పోలేని అశక్తురాలిని.

ఇందుకూ, శిల ద్రవించినందుకూ యిదంతా రాయాల్సొచ్చింది. ●

